సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 28, అక్టోబర్ 2024 పేజీలు - 8




# కాసులు కురిపిస్తున్న... చౌక బియ్యం...

## ప్రభుత్వాలు మారిన ఆగని అక్రమ దందా

**నల్గొండ జిల్లా బ్యూరో**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రేషన్ బియ్యం దందా పై ఉక్కు పాదం మోపలేకపోయింది. పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాల ఉత్తమ్‌కుమార్ రెడ్డి బాధ్యతలు చేపట్టి అక్రమార్కులపై ఎలాంటి చర్యలు చేపట్ట లేదు. నల్గొండ జిల్లాలో అనేక గోదాముల్లో అధికారులు తనిఖీ చేయకపోవడంతో వేల టన్నుల చౌక బియ్యాన్ని అక్రమ మార్గాల్లో సమీకరించి నిలువ చేస్తున్నట్లు గుర్తించినప్పటికీ చర్యలు లేకపోవడం గమనారం. దీనికి సంబంధించి కీలక పాత్రధారుల పైన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో అక్రమ దందాను ఒకటి రెండు మాసాల్లో తగ్గించి వ్యాపారులు తిరిగి మరింత జోరుగా సాగించడం జిల్లాలో పరిపాటయింది. ఒక్కో నియోజకవర్గం లేదా మండలానికి ఒక పరిమితం కాదు జిల్లావ్యాప్తంగా ఇదే పరిస్థితి. మామూళ్ల మత్తులో పడి అధికారులు ఈ దందా వైపు కన్నెత్తి చూడలేదు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారికి మద్దతుదారులుగా మారుతున్న కొందరు వ్యాపారులు ఈ అక్రమ దందా వెనక కీలక

మిగతా 2లో

### షెడ్యూల్ క్యాస్ట్ వసతిగృహాన్ని మార్చాలని

# కలెక్టర్‌కు సిఫారసు చేస్తాం

### రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు అంజన్ రావు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో అసౌకర్యంగా ఉన్న షెడ్యూల్ క్యాస్ట్ వసతి గృహాన్ని అక్కడి నుంచి తరలించి ప్రభుత్వ స్థలం కేటాయించి పక్క భవనం నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సిఫారసు చేస్తామని రాష్ట్ర బాలల హక్కుల కమిటీ సభ్యుడు పొనుగోటి అంజన్ రావు అన్నారు. ఆదివారం ఆయన వసతి గృహాన్ని పరిశీలించి మాట్లాడారు. అసౌకర్యంగా ఉన్న కారణంగా విద్యార్థులు హాస్టల్‌కు రావడం లేదని ఆయన గుర్తించారు. ప్రతి ఒక్క విద్యార్థి మంచి వాతావరణంలో చదువుకునే స్వేచ్ఛ ప్రభుత్వాలు కల్పించాలని అన్నారు. అనంతరం బీసీ హాస్టల్‌ను తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులతో మాట్లాడారు భోజనం మెనూ గురించి వారిని అడిగి తెలుసుకున్నారు.

# యాదాద్రీశుని సేవలో దేవాదాయశాఖ మంత్రి

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న దేవాదాయశాఖ మంత్రి కొండా ఆలయ ఈఓ భాస్కర్ రావు మంత్రి కొండా సురేఖ వీరిని ఆహ్వానించి అఖండ జ్యోతి దర్శనం చేయించి ఆలయంలోకి తీసుకెళ్లగా ఆలయ అర్చకులు పూర్ణుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద ఆశీర్వచనం చేయగా ఆలయ ఈఓ భాస్కర్ రావు మంత్రి వీరికి నరసింహ స్వామి వారి చిత్రపటాన్ని, స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు. మీడియాతో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం మిగిల్చిన ఆలయ అభివృద్ధి పనులలో మిగిలిన పనుల పై సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. గత ప్రభుత్వం

మిగతా 2లో





# మునుగోడు మండలంలో ప్రభుత్వ కార్యాలయాలలో కనపడని “ముఖ్యమంత్రి ఫొటో”



- అన్ని శాఖలకు చేరని ‘సీఎం ఫొటో’
- కొన్ని శాఖల్లో పెట్టి, కొన్ని శాఖలో పెట్టకపోవడం పట్ల తీవ్ర విమర్శలు
- ఈనెల 7వ తేదితో ముగిసిన గడువు, పట్టించుకోని ప్రభుత్వ శాఖలు
- సీఎం ఫొటో అందించడంలో కాంట్రాక్టర్ వైఫల్యం

మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు సందర్భంగా ప్రభుత్వం ఫైనల్ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రదర్శించాలని గత నెల సెప్టెంబర్ 26న ప్రభుత్వం ఆదేశాలు జారి చేసింది. అంతే కాకుండా అక్టోబర్ 7వ తేదీ లోపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి ఫోటో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లు, డివిజన్, మండల అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అందుకు సీఎం రేవంత్ రెడ్డి ఫోటో నమూనా కూడా విడుదల చేసింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సీఎం ఫోటో పెట్టాలని తెలిపింది. కానీ మునుగోడు మండలంలో మాత్రం కొన్ని శాఖలో మాత్రమే ఏర్పాటు చేసి మిగతా శాఖలలో ఏర్పాటు చేయకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దీనిపై కొన్ని శాఖల అధికారులను సీఎం ఫోటో పెట్టకపోవడం గురుంచి మునుగోడు సూర్య ప్రతినిధి ఆరా తీయగా మాకు మాత్రం సీఎం ఫోటో రాలేదని, మేము సొంత డబ్బులతో అయన సీఎం ఫోటో పెట్టుకుంటామని చెప్పడం గమనార్హం. ఇప్పటికే కొంత మంది నాయకులు ప్రభుత్వ కార్యాలయాలలో రేవంత్ రెడ్డి ఫోటో లేదని వాదనపై ప్రభుత్వం స్పందించి తెలంగాణ

మిగతా 2లో

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన రేగు సిద్ధులు



రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజాపేట మండల కేంద్రానికి చెందిన మెరుగు శీను ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం కాంగ్రెస్ నాయకులు రేగు సిద్ధులు పరామర్శించి. 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ పెంట సత్యం, చల్మల్లపల్లి లక్ష్మణ్, గర్దాసు శ్రీశైలం, నరేందర్, గుర్రం శ్రవణ్, మంకయ్య, శంకరయ్య, నరసయ్య పాల్గొన్నారు.

## వారి స్నేహం మరువరానిది



మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన గట్టికొప్పుల మోహన్ రెడ్డి కుమారుడు అశోక్ రెడ్డి వివాహ వేడుకల్లో చిన్ననాటి స్నేహితులు మరువకుంట వచ్చారు. ఈ రోజుల్లో ఎవరి పని వారికి బిజీ బిజీగా ఉండే రోజుల్లో చిన్ననాటి స్నేహితుడు అని మర్చిపోకుండా అందరూ స్నేహితులు వచ్చినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు అని వరుడు చెప్పాడు. ఇట్టి కార్యక్రమంలో గుండ్ల ఉదయ్ రెడ్డి, రాజేష్, గట్టికోప్పల రవి కుమార్ రెడ్డి, పందిరి గోవర్ధన్ రెడ్డి, హరీష్, అరవింద్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కాసులు కురిపిస్తున్న... చౌక బియ్యం...

*(మొదటిపేజీ తరువాయి)*

పాత్ర పోషిస్తున్నారు. ఒక్కో నియోజకవర్గంలో ప్రతినెల కోటి రూపాయల పైనే చేతులు మారుతున్నాయి అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మార్కెట్లో సాధారణ బియ్యం ధరలు పెరగడంతో రేషన్ బియ్యం వినియోగదారుల నుంచి సేకరించే ధరను కూడా అక్రమార్కులు పెంచుతున్నట్లు సమాచారం. గతంలో వినియోగ దారుల నుండి కిలోబు పది రూపాయల నుంచి 12 రూపాయల వరకు చెల్లించే వారు కాగా ఇప్పుడు రేషన్ బియ్యానికి డిమాండ్ పెరగడం, అలాగే మార్కెట్లో సాధారణ బియ్యం ధరలు నింగిణించడంతో ఈ బియ్యానికి కిలో 14 నుంచి 15 రూపాయల చొప్పున పెరిగే అవకాశం లేకపోలేదు. లారీల్లో డీసీఎంలో తరలించి మిర్యాలగూడ, హుజూర్నగర్, ఇతర నియోజకవర్గాల్లో మిల్లర్లు ఈ బియ్యానికి కిలోకి 22 నుంచి 23 రూపాయల వరకు ముట్ట చెబుతున్నారు. ఈ బియ్యాన్ని పాలిచ్చేసి ఇతర ప్రాంతాలకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. నల్గొండ జిల్లాలో ప్రభుత్వం గట్టిగా పెట్టకపోవడంతో అక్రమ వ్యాపారులు ఈ దందాను మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. ఈ అక్రమబియం దందా వ్యవహారంపై నెలవారి చేతులు మారుతున్న భారీ మొత్తము నియోజకవర్గాల్లో నెలకు కోటి రూపాయలపైనే అని తెలుస్తుంది. నేరుగా కిలోల లెక్కన కొనుగోలు చేసే వ్యాపారులు ప్రతి నియోజకవర్గంలో 200 ఉన్నారు వీరందరూ కలిసి నెలకు లక్షల రూపాయలు మింగుతున్నరని తెలుస్తుంది. ఈ బియ్యం కొనుగోలు చేస్తున్న బడా వ్యాపారులకు నేలకు 35 లక్షల నుండి 40 లక్షల పైబడి గిట్టుబాటు అవుతున్నట్లు సమాచారం ఇంత జరుగుతున్నా పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం ఎలాంటి తనిఖీలు చేయకపోవడం తో జిల్లాలో ఈ అక్రమ దందా జోరుగా కొనసాగుతుంది. జిల్లాలో పలువురు చౌక ధరల దుకాణదారులే ఈ అక్రమ దందాలో పాల్పడుతున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వీరి వ్యాపారం వ్యతిరేక కొనసాగుతుంది. ఇప్పటికైనా పౌరసరఫరాల శాఖ అధికారులు చౌక ధరల దుకాణాలపై తనిఖీ లేకపోవడమే కారణమని పలువురు విమర్శలు చేస్తున్నారు.

### అంత్యక్రియల కోసం మృతురాలి కుటుంబానికి

## 20 వేల ఆర్థిక సాయం అందజేసిన కొడారి లతా మల్లేష్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మేకల కొమరమ్మ (90) అనారోగ్యంతో శనివారం రాత్రి మరణించింది. ఈ విషయం తెలుసుకున్న మల్కాపురం గ్రామానికి చెందిన కొడారి లతా, మల్లేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆ కుటుంబానికి దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుతూ అంత్యక్రియల కోసం వారి కుటుంబ సభ్యులకు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామస్తుల సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో తోడేటి వెంకటేష్, ఎస్.శంకరయ్య, ఎస్.రఘు, గుంటి మల్లయ్య, చంద్రకాంత్ రావు, గుంటి మహేష్, పిడిగు జంగయ్య, ఆనంద్ చారి, పిడిగు భాను, శ్రీను బండారి మహేష్, పోషమ్మ, భారతమ్మ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా చింతపల్లి మండల యాదవ సంఘం నూతన అధ్యక్షులుగా దాసరి నిరంజన్ యాదవ్‌ని ఎకగ్రీవంగా ఎన్నిక చేసి నల్గొండ జిల్లా యాదవ సంఘ అధ్యక్షులు ముచ్చర్ల ఎడుకొండల్ యాదవ్ యాదవ్ నియామక పత్రం అందజేశారు. ఆదివారం సాయి సుమంగలి ఫంక్షన్ హల్‌లో మండలంలోని అన్ని గ్రామాల నుండి యాదవ్‌లు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ్ సంఘ జాతీయ అధ్యక్షులు రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్, కడారి అంజయ్య, ముత్యాల సర్వయ్య, సోమబోయిన సుధాకర్ యాదవ్, లోడంగి గోవర్ధన్ యాదవ్, జంగిటి నర్సింహ యాదవ్, దాసరి. శ్రీనివాస్ యాదవ్, మేకల శ్రీనివాస్ యాదవ్, పల్లా వెంకటయ్య, శివర్ల రమేష్ యాదవ్, మర్ల వెంకటయ్య యాదవ్, గునమోని కొండల్ యాదవ్, దాసరి రాజు యాదవ్,బైకని రాములు, వడ్లకొండ యాదయ్య యదవ్, వడ్లకొండ రాములు యాదవ్, తదితరులు పాల్గొన్నారు. యాదవ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, చింతపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షులుగా దాసరి నిరంజన్ యాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షులు గునమోని కొండల్ యాదవ్, ఉపాధ్యక్షులు : మెండే వెంకటయ్య, వరాల రంగయ్య, నెరటి వెంకటయ్య, శివర్ల కృష్ణ యాదవ్, మూడీగా మల్లేశ్, జబ్బు లింగం, ప్రధానకార్యదర్శి గంగల వెంకటయ్య, కార్యదర్శి మర్ల నందయ్య, గొడుగు శ్రీనివాస్ యాదవ్, ప్రచార కార్యదర్శి నక్కనమోని పరమేష్, కోశాధికారి మర్ల వెంకటయ్య, కార్యదర్శి, నాధిరి శ్రీశాలం, గాడుదుల యాదయ్య, దుడిమెట్ల అంజయ్య, అన్ని గ్రామాల యాదవ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రీశుని సేవలో దేవాదాయశాఖ మంత్రి

*(మొదటిపేజీ తరువాయి)*

ఆలయ పునర్నిర్మాణం చేశారు. కానీ భక్తులకు కావాల్సిన మౌళిక సదుపాయం ఏర్పాటు చేయలేదు.. కానీ మేము అధికారంలోకి రాగానే భక్తులకు అనేక మౌళిక సదుపాయాలు కల్పించాం. ఆలయ గోపురానికి బంగారు తాపడం పనులు ప్రారంభమయ్యాయి.గతంలో బంగారు తాపడం పనులు చేసిన సంస్థనే ఇప్పుడు బంగారు తాపడం పనులు చేస్తుందని తెలిపారు. స్వామీ వారి ఆలయానికి వెళ్ళడానికి వృద్ధులు, వికలాంగులు, చంటిపిల్లల తల్లులకు ఆలయంలో ప్రత్యేక ఏర్పాటు చేసాం... ఇంకా కొండపైన భక్తుల బసకోసం డార్మటరీ హాల్ అలాగే భక్తులు పుణ్యస్నానం ఆచరించడానికి గతంలో లాగే పుష్కరిణీ ఏర్పాటు చేశాం అలాగే మున్ముందు ఇంకా భక్తులకు కావలసిన సౌకర్యాలు సమకూరుస్తామని మంత్రి కొండా సురేఖ అన్నారు.

## మునుగోడు మండలంలో ప్రభుత్వ కార్యాలయాలలో కనపడని "ముఖ్యమంత్రి ఫోటో"

*(మొదటిపేజీ తరువాయి)*

వ్యాప్తంగా అక్టోబర్ 7వ తేదీ వరకు గడువు ఇస్తూ ఆదేశాలు ఇచ్చింది. కానీ అందుకు భిన్నంగా మునుగోడు మండల వ్యాప్తంగా కొన్ని శాఖలలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టీ కొన్ని శాఖలలో పెట్టకపోవడం పట్ల మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అన్ని శాఖల సంబంధిత అధికారులకు అక్టోబర్ 7వ తేదీ వరకు సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఉండాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికిని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఫోటో లేకపోవడం కాంట్రాక్టర్ లోపమం అని అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు పూర్తి అయినప్పటికీ అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో లేకపోవడం గమనార్హం. సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ అక్టోబర్ 7 వరకు గడువు ఇచ్చినా కొన్ని శాఖలలో పెట్టీ మిగతా శాఖలకు కాంట్రాక్టర్ పట్టించుకోక పోవడం పూర్తిగా నిర్లక్ష్యానికి నిదర్శనం అని కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని కొంతమంది నాయకులు, అధికారులు వాపోతున్నారు. ఇకనైనా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సీఎం ఫోటో పెట్టడానికి జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని మండల వ్యాప్తంగా నాయకులు వేడుకుంటున్నారు.

## పండ్ల దుకాణం పై దూసుకెళ్లిన కారు

### - తప్పిన పెను ప్రమాదం

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నేరేడుచర్లలోని ప్రధాన చౌరస్తాలో ఆదివారం రాత్రి మిర్యాలగూడ నుండి వస్తున్న బొలెరో వాహనం అతివేగంగా వస్తు ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసుకున్న పండ్ల దుకాణం పైకి దూసుకు వెళ్లగా పండ్ల దుకాణం వద్ద నలుగురికి గాయాలయ్యాయి. ఒక ద్విచక్ర వాహనం నుజ్జునుజ్జయ్యింది. గాయాలైన వారిని హుటాహుటిన 108లో ఆసుపత్రికి తరలించారు. పొనుగోడుకు చెందిన వాహనంగా అనుమానిస్తున్న అట్టి వాహనం ప్రధాన కూడలి వద్ద జనసంచారం రద్దీగా ఉన్న సమయంలో వేగంగా రావడం పండ్ల దుకాణం పైకి దూసుకు వెళ్లగా పక్కనే స్ట్రీట్ ఫుడ్ నిర్వహిస్తున్న ప్రాంతంలో పదుల సంఖ్యలో అల్పాహారం స్వీకరిస్తున్న సమయంలో ఇలా జరగడం తృటిలో భారీగా జరిగే ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పండుగ సీజన్ కావడం ప్రధాన చౌరస్తా వద్ద ఏ ఒక్కరోజు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి పోలీసులు ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా చూసుకునేందుకు ఎప్పుడు పోలీసుల పర్యవేక్షణ లేకపోవడంతో పాటు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయకపోవడంతో తలచుగా ప్రమాదాలు జరుగుతూ వస్తున్నాయి. వాహనదారులు ప్రధాన రహదారి, ప్రధాన కూడలి కావడం, తోపుడు పండ్లు పండ్ల వ్యాపారులతో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతమైనప్పటికీ కట్టడి, నిఘా లేకపోవడంతో నిత్య జనసంచారం ఉన్న వాహనదారులు మాత్రం ఇష్టం వచ్చినట్లుగా వాహనాలు నడుపుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రద్దీ సమయంలోనైనా ట్రాఫిక్ ఆంక్షలు విధించి నిగా ఉంచి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



# అదుపుతప్పి టిప్పర్ పల్టీ




మర్రిగూడ, మేజర్‌న్యూస్ : టిప్పర్ వాహనం అదుపుతప్పి పల్టీ కొట్టిన సంఘటన మర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం రామ్ రెడ్డి పల్లి గ్రామం నుండి మర్రి గూడ వైపు వస్తున్న టిప్పర్ ఒక వాహనాన్ని తప్పించబోయి రోడ్డు ప్రక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొని పల్టీ కొట్టినట్లు వారు తెలిపారు. ఈ ఘటనలో రెండు డబ్బాలు ధ్వంసం అయ్యాయి. స్తంభాన్ని ఢీకొనడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అక్కడికి వచ్చిన ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఘటనతో మర్రిగూడ మండల కేంద్రంలో ఆదివారం రాత్రి విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

# తాటి చెట్టు పై నుండి జారిపడిన గీత కార్మికుడిని పరామర్శ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : వలిగొండ మండలం పైల్వాన్ పురం గ్రామానికి చెందిన కల్లెపు మహేష్ వయస్సు 23 వృత్తిలో భాగంగా కల్లు తియుటకు ఆదివారం ఉదయం వెల్లగా ప్రమాదవశాత్తు మోకుజారి కింద పడి గాయాల య్యాయి వెంటనే తీవ్రంగా గాయపడిన మహేష్‌ను తోటి వారు రామన్నపేట ఆసుపత్రికి తరలించారు. ప్రమాద విషయం తెలిసి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు భావండ్లపల్లి బాల రాజు, మహేష్‌ను పరామర్శించి ప్రభుత్వం తక్షణమే ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు పులి బిక్షం, ఎర్ర రవీందర్, మండల కమిటీ సభ్యులు పబ్బతిఆంజనేయులు, రాగిరి బాలకృష్ణ, బావండ్లపల్లి సత్యం ఉన్నారు.

# ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు

## ఎస్ఐ ప్రవీణ్ కుమార్

మునగాల, మేజర్‌న్యూస్ : ఆటో డ్రైవర్లు ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామ శివారులో జాతీయ రహదారి పై పరిమితికి మించి జనాలని ఎక్కించుకొని వస్తున్న ఆటోలను ఆపి చలానాలను రాసి మాట్లాడారు. ఆటో డ్రైవర్లు అత్యాశకు పోయి పత్తికూల్లకు వెళ్లే వారిని ఒక్కొక్క ఆటోలో పరిమితికి మించి సుమారు 20 మందిని ఎక్కిస్తున్నారని ఏదైనా అనుకోకుండా ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం తీవ్రస్థాయిలో ఉంటుందని దీన్ని గమనించి కూలీలు కూడా ఆటోలో పరిమితికి మించి ఎక్కువ వద్దని సూచించారు. అనంతరం 13 ఆటోలకు ఫైన్‌లు రాసి మరో మారు జనాలను పరిమితికి మించి ఎక్కిస్తే ఆటోలు సీజ్ చేస్తానని డ్రైవర్ని హెచ్చరించారు.



# మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మాచారం గ్రామంలో చోటు చేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ అంగోతు యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం మాచారం గ్రామానికి చెందిన శనగాని సైదులు వద్ద అదే గ్రామానికి బొల్లక సైదమ్మ గతంలో రూ.50 వేలను అప్పుగా తీసుకున్నారు. అయితే వాటిని తిరిగి ఇవ్వమని తన భర్త అయిన బొల్లక జానయ్యకు ఇచ్చి అతనికి తోడుగా యగ్గడి శ్రీనివాస్‌ను ఇచ్చి పంపగా, అట్టి డబ్బులను శనగాని సైదులుకు ఇవ్వకపోయేసరికి శనివారం బొలక సైదమ్మ, బొలక రామయ్య, బొలక సైదులు, బొలక కొమ్ములయ్య మరియు బొలక బక్కయ్యలు కలిసి యగ్గడి శ్రీనివాస్‌ను పిలిచి శనగాని సైదులుకు ఇవ్వకుండా రూ.50 వేలు ఏమి చేశారని అడిగి అందరి సమక్షంలో అడగడంతో యగ్గడి శ్రీనువాస్ తీవ్ర మనస్తాపం చెంది ఆదివారం వ్యవసాయ భూమి వద్దకు వెళ్ళి తన తమ్ముడి పత్తి చేనులో ఉరి వేసుకొని మరణించాడు. మృతుని భార్య జానకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# మూసి ప్రక్షాళన చేస్తే.. మేమే సన్మానిస్తాం

## మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం మూసి ప్రక్షాళన చేస్తే... వారిని మేమే సన్మానిస్తామని చేసి చూపించాలని మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మూసి ప్రక్షాళన ప్రజా చైతన్య యాత్రలో నిన్న జరిగిన సమావేశంలో వారు మాట్లాడిన మాటలను ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూసి ప్రక్షాళన చేస్తుంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని ఆరోపణలు చేయడం తగదన్నారు. మూసి ప్రక్షాళనలో భాగంగా పేద ప్రజల ఇండ్లను కూల్చేస్తామంటే మేము వారికి ప్రత్యామ్నాయంగా స్థలాన్ని లేదా ఇంటిని నిర్మించి వారికి ఒక దారి చూపాలన్నాము. గత ప్రభుత్వం మూసి ప్రక్షాళన చేయలేదని విమర్శిస్తున్నారు తప్ప గత 60 ఏళ్ల నుండి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏంటని వారు ప్రశ్నించారు. అలాగే రైతుబంధు 15000 ఇస్తానని చెప్పడమే కానీ గత ప్రభుత్వం ఇస్తున్న పదివేల రూపాయలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. రైతు రుణమాఫీ రెండు లక్షలు చేస్తామని చెప్పి ఇంకా 60 శాతం రుణమాఫీ జరగలేదన్నారు. హైడ్రా పేరుతో పేద ప్రజల ఇల్లు కూల్ చేస్తున్నారు మరి ఆ ఇళ్లకు ఇచ్చిన పర్మిషన్ అధికారులను ఎవరైనా సస్పెండ్ చేశారా.. దానికి వ్యతిరేకం తప్ప మూసి ప్రక్షాళన చేస్తామంటే మేము స్వాగతిస్తాం. ఇండ్లు కూల్చేసిన పేద ప్రజలకు ప్రత్యామ్నాయంగా వేల ఎకరాల ప్రభుత్వ భూమిలో ప్లాట్లు గాని ఇల్లు గాని కట్టించండన్నారు. మొదటగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటీ సుధాకర్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పట్టణ శాఖ అధ్యక్షుడు సీత వెంకటేష్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు సామ రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు ముత్యాల మహిపాల్ రెడ్డి, పగిళ్ల సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, కుడికాల అఖిల బలరాం, దేవరాయ కుమార్, మునుకుంట్ల బాలచంద్రం, శేఖర్ రెడ్డి, రవీందర్, నోముల ఉపేందర్ రెడ్డి, కల్యూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు సిఎం అమలు చేయాలి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనూతుల రేవంత్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, తెలంగాణ ఉద్యమకారులకు ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్, మైనారిటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్ కే చాంద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల ఫోరం సమావేశంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రాష్ట్రవ్యాప్తంగా ప్రెస్ మీట్‌లు పెట్టాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం విలేకర్ల సమావేశంలో అన్నారు. తెలంగాణాలో తొలిదశ, మలిదశ రాష్ట్ర సాధన పోరాటాలలో వందలాది మంది ఉద్యమకారుల బలిదానాలు చేసుకున్నారని, అమరులు నీళ్లు, నిధులు, నియామకాలే ఎజెండాగా పోరాడుతూ తొలిదశలో పోలీసుల తూటాలకు బలి అయితే, మలిదశలో స్వీయ బలిదానాలు చేసుకొని తెలంగాణ రాష్ట్ర సాధనకు మార్గాన్ని సుగమం చేసి, సాధించి అమరులైనారని, సకలజనుల సమ్మెలు, విద్యార్థి, రైతు, మహిళల పోరాటాలు, అన్ని ప్రజా సంఘాల ఉద్యమం వెరసి తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటైందిని, రాష్ట్రాన్ని సాధించుకున్న సంబరాలు కొద్ది రోజులలోనే ఆవిరై, కలలు కల్లలుగా మిగిలాయాని. గత ప్రభుత్వం కనీసం ఉద్యమకారుల జీవితాల గురించి ఆలోచన కూడా చేయకుండా, వందలాదిమంది అమరులను కూడా గుర్తించ నిరాకరించి అవమానించిన పరిస్థితిని మనం చూసామని, గత ఆరు సంవత్సరాలకు పైగా ఉద్యమకారుల హక్కులను సాధించుకోవడానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పోరాడుతూనే ఉంది. గత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించ నిరాకరించింది. అయినా పట్టుదలతో డాక్టర్ చీమ శ్రీనివాస్ చైర్మన్‌గా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఎక్కడ తగ్గకుండా, తడబడకుండా, భయపడకుండా ఉద్యమకారుల హక్కుల కోసం పోరాడుతూనే ఉంది. పోరాటంలో ముందు నడిచిన పేదలు, పేద కళాకారుల డిమాండ్లను తెలంగాణ సమాజం ముందు సజీవంగా ఉంచిందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఉద్యమకారుల డిమాండ్లను ఆరు హామీలలో ఒక హామీనీ పెట్టే విధంగా ఉద్యమకారుల ఫోరం చేస్తున్న కృషితో సాధించుకున్నాము. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి పది సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు మరికొన్ని డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం ముందు ఉంచుతున్నామని, నోముల శంకర్, ఎస్.కే.చాంద్ అన్నారు. ఈ సమావేశంలో ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య, ఎండి ఇమామ్ సాబ్, పూసల బాలయ్య, ప్రవీణ్, సర్దకృష్ణ, సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల), అడ్వకేట్ కోనూరు శ్రీనివాస్ గౌడ్, ఉద్యమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బి.సి. కుల గణన స్వాగతిస్తున్నాం

## పాలడుగు నాగార్జున

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం బీసీ జన గణన పారదర్శకంగా లెక్కించాలని అవకతవకలు లేకుండా సక్రమంగా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుపాలడుగు నాగార్జున అన్నారు. నల్లగొండ మండలం జి.చెన్నారం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ మహాసభ కట్ట అంజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఎట్టకేలకు ప్రభుత్వం బీసీ జనాభా లెక్కలను కట్టడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. జనాభా లెక్కల ఆధారంగా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించడం ప్రజా ప్రాతినిధ్యలో కూడా రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి నాలుపరాజు సైదులు నాయకులు కట్ట అంజయ్య, మారగోని అంజయ్య, శ్రీను, ఎర్రయ్య, పాండురజు, నర్సింహా, వెంకటయ్య, గిరి, ఆనంద్, శంకరయ్య పాల్గొన్నారు.



## ప్రజా సేవకు శ్రీకారం చుట్టిన రఫీ బాయ్



దామచర్ల, మేజర్‌న్యూస్ : దామరచర్ల గ్రామ ప్రజల సేవకై ఒక యువ కెరటం ముందుకు వచ్చింది. వారికి సేవ చేయడం కోసం నడుం బిగించాడు బిఆర్ఎస్ యువ నాయకుడు రఫీ బాయ్. అందరూ మంచిగా ఉండాలి, అందులో నేను ఉండాలి అని తపించే గుణం గల అతను దామరచర్ల గ్రామ పరిధిలోని నిరు పేదలకు తన వంతు సహాయం చేయాలని నిర్ణయించారు. గ్రామంలోని బొడ్డురాయి వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి రఫీ భాయ్ ఆపద్బంధం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రఫీ బాయ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం కింద పేదల ఇళ్లలో జరిగె శుభ కార్యక్రమాల, దశ కర్మలకు 25 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేయడం తోపాటు అనారోగ్యంతో బారిన పడి అవస్థలు పడుతున్న వారికి రూ 3వేలు ఆర్థిక సాయం అందించనున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మండల అధ్యక్షుడు



మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మైనంపాటి శ్రీనివాస్ గారి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గోని నూతన వరుడు వదువులను ఆశీర్వధించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ మైనంపాటి గురువారెడ్డి. ఇట్టి కార్యక్రమంలో మండల, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ సెలక్షన్స్ ప్రారంభం

కోదాడ, మేజర్‌న్యూస్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు లామ్ దేవరాజ్‌లు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని స్థానిక సీసీ రెడ్డి పాఠశాలలో కోదాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ అండర్ 14, అండర్ 17బాల, బాలికల సెలక్షన్స్‌కు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగాల్లో క్రీడ కోటాలో అవకాశాలు పొందవచ్చు అన్నారు. నవంబర్‌లో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైన విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలవాలన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 104 మంది విద్యార్థులు ఈ సెలక్షన్స్‌లో పాల్గొనగా 56 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంల ప్రధానోపాధ్యాయులు యాన్ జ్యోతి, ఆజాం బాబా, వినయ్ భాస్కర్, గోపికృష్ణ, డివిజి కళ్యాణ్, అర్జున్, కుమార్, విజయ్, ప్రభాస్, సాయి, వేణు, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.



# జోరుగా సాగుతున్న ఇసుక దందా

### ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా ఇసుక రవాణా

### తూతూ మంత్రంగా అధికారుల పర్యవేక్షణ

### వేసవిలో రైతులకు శాపంగా మారనున్న పాలేరు వాగు





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని తాళ్ల సింగారం, వెంకేపల్లి, మాచినపల్లి, బికుమళ్ల గ్రామాలలో జోరుగా ఇసుక దందా కొనసాగుతుంది. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల గుండా పాలేరు వాగు ప్రవహిస్తూ ఉండడం ఆయా గ్రామాలలోని ఇసుక దందా దళారులకు సొమ్ము చేసుకోవడానికి నిలయంగా మారింది పాలేరు వాగు. ఇసుకను తరలించడానికి ప్రభుత్వం ఎలాంటి అనుమతులు ఇవ్వనప్పటికీ, ఇసుక దళారులు మాత్రం జోరుగా తమ దందాను రాత్రికి రాత్రి కొనసాగిస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులకు ఇసుక రవాణా గురించి తెలియజేసినా ఫలితం ఉండడం లేదని, అధికారులు తూతూ మంత్రంగా వచ్చి ఇసుక దందా దళారులను మందలించి వెళుతున్నారే తప్ప వారిపై సరియైన చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కులు దందాను జోరుగా కొనసాగిస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇసుకను అక్రమ రవాణా చేయడమే తప్పనుకుంటే, ఇసుక దొరికే సీజన్ కాదు కాబట్టి మేము తెచ్చే ఈ ఇసుకను తప్పక కొంటా రనే భావనతో అత్యధిక రేట్లకు విక్రయిస్తున్నారు. ఇసుకను ఇలా వాగులో నుండి తోడడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతాయని రానున్న వేసవికాలంలో నీరు అడుగుభాగానికి చేరిపోతుందని మాకు పంటలు పండించుకోవడానికి కావలసిన నీరు లేకుండా పోయి ఇబ్బందులు ఏర్పడతాయని పాలేరు వాగు సమీప రైతులు లబోదిబోమంటున్నారు. మండలంలో పాలేరు వాగు ఇసుక దళారులకు నిధిగా మారడంతో రాత్రికి రాత్రి ఇసుకను రవాణా చేస్తూ డబ్బులు దిండుగా వెనుకేసుకుంటున్నారని, ఇసుక దందా దళారుల జేబులు నింపుకోవడం కోసం వాగు సమీప రైతులందరి పొట్టలు కొడుతున్నారని, పదిమంది కోసం వేల మంది కడుపు కొట్టడం సరికాదని, వేల మంది రైతుల ఆర్తనాధాలను పట్టించుకోవా ల్సిన అధికారులు పదిమంది దళారుల జేబులు నింపడం కోసం తాము నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా జరిగిన విషయం అధికారులకు తెలిసినప్పుడు తూతూ మంత్రంగా వచ్చి దళారులు ఇచ్చే మామూల్లు తీసుకొని ఇసుక రవాణా ట్రాక్టర్లను, యజమానులను విడిచిపెడుతున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. దానితో వారి ఆగడాలు ఆగడం లేదని రైతులు ఎంత మొత్తుకున్న పట్టించుకోకుండా ఇసుక దందా కొనసాగిస్తున్నారని, ఈ అక్రమ రవాణా ఇలానే కొనసాగినట్లయితే పాలేరు వాగులో వచ్చే వేసవికాలంలో చుక్క నీరు కూడా ఉండదని రైతులకు వేసవికాలం పంటలు పండవని దానితో రైతులకు తీరని నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు, ఉన్నతాధికారులు చొరవ తీసుకొని అక్రమ ఇసుక రవాణాను ఆపనట్లయితే రైతులందరము రోడ్డునెక్కి అధికారులు దిగివచ్చేంత వరకు ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు. ఎస్ఐ మహేంద్రనాథ్. జోరుగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణా పై స్థానిక ఎస్ఐ మహేంద్రనాథ్‌ను వివరణ కోరగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని వారు అన్నారు. ఇసుక కావాల్సిన వారు ప్రభుత్వ అనుమతులు తీసుకుని అనుమతుల ప్రకారమే ఇసుక రవాణా చేయాలని, అలా కాకుండా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేసినట్లయితే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి జిల్లా అధ్యక్షులు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ తుర్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో నేడు మాదాపురం గ్రామములోని బీజేవైఎం కార్యకర్త నివాసంలో దేశ ప్రధాని మన్‌కీ బాత్ కార్యక్రమాన్నికార్యకర్తలతో కలిసి బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ వీక్షించారు, అనంతరం కార్యకర్తలతో పార్టీ సంస్థాగత విషయాల గురించి దిశ నిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యాటపంటయ్య, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మంగు నర్సింహ రావు, మాజీ మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ బీజేపీ కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మురళి, మోత్కుపల్లి భిక్షపతి, రామచందర్ పాల్గొన్నారు.

## ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు గ్రామంలో ఆదివారము భారతీయ జనత పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 150,152 బూత్‌లలో ముమ్మరంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజు యాదవ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర,జిల్లా ఓబీసీ అధికార ప్రతినిధి పల్లెకాడి బస్వయ్య గౌడ్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మాధవి తదితరులు పాల్గొన్నారు.



## ధర్నా చేసిన బాధిత కుటుంబం

నకిరేకల్, మేజర్‌న్యూస్ : శనివారం రాత్రి మానయి కుంట బ్రిడ్జి మీద స్టేజి ఢీ కొట్టి జరిగిన ఆక్సిడెంట్‌లో చరణ్ అనే వ్యక్తి మరణించాడు. బాధితుని కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం నిన్న రాత్రి నుండి ఇప్పటి వరకు చూపించ కుండా పోస్ట్ మార్టం చేయకుండా మార్చూరిలో పెట్టారు అని మాకు న్యాయం చేయాలి అని నకిరేకల్ ప్రభుత్వం అస్పత్రి ముందు ధర్నా ఆదివారం నిర్వహించెరు. ఎస్ఐ లచ్చి రెడ్డి పోలీస్‌లు వచ్చి ధర్నా విరమింప చేసారు. ప్రభుత్వం వెంటనే మాక్ న్యాయం చేయాలని బాధిత కుటుంబ కోరుతున్నారు.



# పిల్లాయిపల్లి-దేశ్‌ముఖి రోడ్డును వెంటనే మరమ్మత్తు చేయించాలి

## పివైఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి దేశ్‌ముఖి మధ్య రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని ప్రభుత్వం వెంటనే దెబ్బతిన్న రోడ్డును మరమత్తు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం(పీ వై ఎల్) పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ డిమాండ్ చేశారు. ఆదివారం రోడ్డు గుంతలుగా ఉన్న పిల్లాయిపల్లి నుండి దేశ్ ముఖి రోడ్డు వెళ్లే రహదారి రోడ్డును పీ వై ఎల్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ, పిల్లాయిపెల్లి నుండి దేశ్ముఖి గుండా, హైదరాబాద్ పోవడానికి ఈ రోడ్డు తప్ప మరి దారి లేదని, పిల్లాయిపల్లి నుండి ఇతర గ్రామాలకు పోవాలంటే, రోడ్డు దెబ్బతినడంతో రాకపోకలు ఆగిపోయాయని అందుకు ప్రజలు ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం, అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రజల అసౌకర్యాన్ని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ సూరి బుచ్చయ్య,కే మోహన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, సత్యనారాయణ, నరేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ నాంచారమ్మ, పోతురాజు విగ్రహాల ప్రతిష్ట

## పాల్గొన్న మేడ్చల్ డిసిపి ఐపీఎస్ కోటిరెడ్డి దంపతులు



మునగాల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఏకలవ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ నాంచారమ్మ, పోతురాజు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా శ్రీ నాంచారమ్మ పోతురాజు విగ్రహాలకు గ్రామంలో ఊరేగించడం, జలాభిషేకం చేయడం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మేడ్చల్ డిసిపి ఐపీఎస్ నంద్యాల కోటిరెడ్డి, కవిత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి బంధువుల రాకతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది ప్రతిష్ట కార్యక్రమంలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రాజకీయాలు పార్టీల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ రేణుక ఎల్లమ్మ స్థిర యంత్ర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమా నిర్వహించి అనంతరం ప్రతిష్ట మహోత్సవాన్ని వేద బ్రాహ్మణులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మ వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గ్రామ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు పెద్ది శశిధర్ శర్మ, త్రిదండపాణి సింహాద్రి, కిషోర్, హరిదాసు, పాంగల బాలకృష్ణ, సోక్కుల పాపిరెడ్డి, కుంభం వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గౌరీనాథ్, గురు శ్రీశైలం, రాళ్ల బండి సుగ్రీవ చారి, జాగిల్లపురం సతీష్, గుంటి శ్రీశైలం, జూపల్లి రాంనర్సయ్య, జూపల్లి శ్రీనివాస్, భూశెట్టి అశోక్, రాళ్ల బండి భార్గవాచారి, జూపల్లి కనక రాజు, దేశపాండ్య బాలయ్య, అల్వాల నరసింహులు, అల్వాల వెంకటేష్, పాంగల బాలస్వామి, మంత్రి రామచంద్రం, ఫతేపురం మహేందర్, గుంటి కృష్ణ, దాసరి గురువయ్య, జూపల్లి పాండు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్ల నెరవేర్చాలి




వలిగొండ, మేజర్‌న్యూస్ : ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఆదివారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారుగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించకుండా చిన్నచూపు చూడడంతో ఉద్యమకారులు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ఉద్యమకారులను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలలో ఒక ప్రకటన ఉద్యమకారుల కేటాయించడం చాలా సంతోషమని ఇచ్చిన హామీలను నెరవేర్చి ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతోమంది అమరులైనారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కూడా ఉద్యమకారులు ఎంతో కృషి చేశారని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు ఉద్యమకారుల ముఖ్య డిమాండ్లను ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఇందిరమ్మ ఇళ్లలో ఉద్యమకారులకు ఉద్యమ కళాకారులకు 10 శాతం కేటాయించాలని ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి కళాకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధ మల్లమ్మ, ఉమ్మడి నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షులు కళ్యాణ్, లక్ష్మారెడ్డి, ఉద్యమకారులపురం జిల్లా నాయకులు బత్తిని రవి, ఈతాప మల్లేశం, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి మల్లం వెంకటేశం, జిల్లా నాయకులు కొండూరు సత్తయ్య, నాగేల్లి రాములు, శ్రీనివాస్, ఎడవల్లి కిరణ్, ఎదురుగట్ల రాములు, ఎం.యాదమ్మ, సిహెచ్.అనిత, ఎం.పద్మ, పి.కవిత, శోభ, పద్మ పాల్గొన్నారు.

# ప్రసీద్ హాస్పిటల్ వారి మెగా హెల్త్ క్యాంప్

## ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్





చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. హైదరాబాద్ ప్రసీద్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో చింతపల్లి ఎక్స్ రోడ్డులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసిద్ హాస్పిటల్ నిర్వాహకులు జూకూరి. చైతన్య రాజు, హాస్పిటల్స్ సిబ్బంది, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ మాజీ సర్పంచ్ ముచర్ల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగ భూషణం, ప్రశాంత్, హరినాయక్, కిషన్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, నాయకులు చింతపల్లి సమీప గ్రామ ప్రజలు తదితరులున్నారు. సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్టు నిర్వాహకులు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చిరుమర్తి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని ఎన్నారం గ్రామా మాజీ ఉపసర్పంచ్ పల్సం బిక్షం గౌడ్ కుమారుని వివాహం రామన్నపేట పట్టణ కేంద్రంలోని జేపీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది, వివాహానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్య చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, గొరిగే నరసింహ, ఎండి.ఆమీర్, నాయకులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల మల్లేశం, బాలగోని శివ, మోట రవీందర్, జాల అమరేందర్ రెడ్డి, కల్లూరి నరేష, ఎండి మోసబ, బొంత్ శేఖర్, ఎండి ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ సమ్మేళన సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : అడ్డగూడూర్ మండలం మానాయకుంటలో జరిగే మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమానికి మద్దతుగా మానాయికుంట బ్రిడ్జిపై ఏర్పాటు చేసిన సభకు శాలిగౌరారం మండలం మాదారం గ్రామం నుండి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి నోముల వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణు లు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తోట కూరి పరశురాం, మాజీ ఎంపిటిసి మామిడి నాగరాజు, ఇందనూరి శ్రీను, దొంతూరి యాదయ్య, గద్దపాటి సైదులు, బందెల శ్రీను, యూత్ విభాగం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# రమణయ్య ఆశయాలు నీరువేరుస్తాం

## పాలడుగు నాగార్జున



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రమణయ్య ఆశయా సాధన కోసం కృషి చేయాలని రమణయ్య మృతి సిపిఎం పార్టీకి తీరనిలోటని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం గంగాన్నపాలెం గ్రామంలో కామ్రేడ్ గంటేకంపు రమణయ్య సంతాప సభ సిపిఎం తిప్పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగార్జున రమణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ రమణయ్య పేద ప్రజల కోసం దున్నేవాడికి భూమి కావాలని పేద ప్రజలకు ఇళ్ల స్థలాల కోసం అనునిత్యం పోరాడిన వ్యక్తిని అన్నారు రమణ అన్న ప్రతి ఒక్కరికి విద్య వైద్యం ఉపాధి కల్పించాలని పాలకుల మీద అనేక పోరాటాలు చెయడం జరిగిందని రమణ అన్న ఏదైతే పాలకులకు వ్యతిరేకంగా పోరాటం చేశారు ఆ పోరాటాన్ని మనందరం తన ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా అందరు సమానమని సమాన హక్కుల కోసం పోరాడిన రమణన్న మన మధ్య లేకపోవడం విచారకరమని అన్నారు మండలంలో అనేక పోరాటాలు ముందుండి నడిపిన రామన్న లేకపోవడం సిపిఎం పార్టీకి రమనన్న కుటుంబానికి తీరనిలోటని అన్నారు. సంతాప సభానంతరం గంటేకంపు రమణయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది సిపిఎం మండల కార్యదర్శి మన్నెం బిక్షం అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సిఐటియు మండల కన్వీనర్ భీమగని గణేష్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గండమళ్ళ రాములు, రమణయ్య, గంటకంపు శ్రీను, సిపిఎం నాయకులు పుల్లెంల శ్రీకార్, జంజరాల సైదులు, గాదె నర్సింహ, బోల్లు రవిందర్ బోట్లు శివ కుమార్ పాపయ్య వెణు రామకృష్ణ రవి చంద్రకళ లింగయ్య సైదులు శివ వెంకటయ్య ఈస్తారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య డిఫెన్స్ అకాడమీలో అగ్ని వీర్‌లో 5గురు ఎంపిక

## రామయ్య శ్రీనివాస్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కేంద్రంలోని రామయ్య డిఫెన్స్ అకాడమిలో ఇండియన్ నేవి అగ్నివీర్ ఉద్యోగానికి ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. రామయ్య డిఫెన్స్ అకాడమిలో మొదటి సంవత్సరం డిఫెన్స్ కోర్సు తీసుకుంటున్న విద్యార్థులు జూలై నెలలో నిర్వహించిన ఇండియన్ నేవీ అగ్ని వీర్ సీనియర్ సెకండరీ రిక్రూట్ జాతీయస్థాయి పరీక్షలో ప్రతిభ చాటి ఉద్యోగం సాధించారు. ఉద్యోగం సాధించిన విద్యార్థులు స్నిఖిత, ప్రిస్కిల్లా, శ్రీహరి, వినయ్, రిషిలను డిఫెన్స్ అకాడమి డైరెక్టర్ రామయ్య, శ్రీనివాస అధ్యాపకులు నగేష్,బొమ్ము శంకర్ సన్మానించారు.

# సింగనబోయిన కిష్టయ్య మృతదేహాన్ని సందర్శించిన మాజీ ఎంపిపి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని ఇంద్రపాల్‌నగరం గ్రామంలో గ్రామానికి చెందిన సింగనబోయిన కిష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందారు, విషయం తెలుసుకున్న మాజీ ఎంపిపి పూస బాలమణీ నర్సింహ కిష్ణయ్య మృతదేహాన్ని సందర్శించి మృతదేహం పై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ గర్దాసు సురేష్, మండల జానయ్య, వంగల అరవింద్, గార్ధసు, వేణు, పబ్బు మచెందర్ పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయండి ఆ తర్వాత ప్రక్షాళన చేపట్టండి

## – బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ మహేందర్‌నాథ్



అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఆ తర్వాత మూసీ నది ప్రక్షాళన చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ మహేందర్‌నాథ్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని విమర్శించారు. మూసీ ప్రక్షాళనను బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన చేపట్టి పనులు కూడా చేసిందని గుర్తు చేశారు. గత 50 ఏళ్ళు రాష్టాన్ని పాలించిన కాంగ్రెస్ ఏ నాడు మూసీని పట్టించుకోలేదని పూర్తిగా కలుషితం కావడానికి కారణం కాంగ్రెస్ పార్టీనేనని వారు మండిపడ్డారు. మొదటగా మూసీ ప్రక్షాళన కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి ప్రక్షాళన చేసి మూసి మురికిని పారదోలిన మహా నాయకుడు కేసీఆర్ అని అన్నారు. మూసీ నది సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నిదులు దుర్వినియోగం చేస్తుందని అన్నారు. సుందరీకరణకు సూమారుగా రూ.30 వేల కోట్లు అవసరమవుతాయని కానీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సుందరీకరణకు రూ. లక్ష 50 వేల కోట్లు అవసరమవుతాయని అనడం దేనికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ నాడు ప్రజల అకాంక్షలకు అణుగుణంగా పని చేయలేదని ఎద్దేవ చేశారు. మూసీ నది ప్రక్షాళన కోసం హైడ్రా పేరుతో నోటీసులు ఇవ్వకుండా పేదల ఇళ్ళను కూల్చడం సరికాదన్నారు. ముందుగా ఎఫ్‌టీఆల్, బఫర్ జోన్‌లను గుర్తించి పునరావసం కల్పించాలని అన్నారు. మూసీ నది ప్రక్షాళన పేరుతో మానాయికుంటా బ్రిడ్జిపై మీటింగ్ కోసం స్టేజీ ఏర్పాటు చేస్తుండగా ఏలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో శనివారం రాత్రి బైక్‌పై వస్తున్న సూర్యాపేటకు చెందిన చరణ్ (17) అనే వలస కూలి మృతి చెందడం జరిగిందని ఆ కుటుంబానికి తక్షణమే రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చేల్లించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా బ్రిడ్జిపై మీటింగ్ ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇచ్చిన అధికారులను కూడా సస్పెండ్ చేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులకు ప్రజలు అధఙకారం ఇస్తే పనులు చేయకుండా వ్యక్తిగత దూషణలు చేయడం మంచిది కాదని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజయ్య, సిగిల్‌విండో మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు నాయకులు జనార్ధన్‌రెడ్డి, నర్సిరెడ్డి, వీరస్వామి, పురుశురాములు, రవి, అయోధ్య, యాదగిరి, సైదులు, దయాకర్, పరమేష్, అరవింద్, రమేష్, మత్యగిరి పాల్గొన్నారు.

# అఖిలభారత యాదవ సంఘం ఉపాధ్యక్షులుగా మల్లేష్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : అఖిల భారత యాదవ సంఘం చింతపల్లి మండల ఉపాధ్యక్షులుగా గోడకండ్ల గ్రామానికి చెందిన ముడిగ మల్లేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా గోడకొండ్ల గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యూత్ సభ్యులు, పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆర్యవైశ్య సంఘం నాయకులు, శ్రీ వేణుగోపాల్ స్వామి గుడి డైరెక్టర్ ఇడుకుల్ల.రాము, దేవరకొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రహీం, యాదవ సంగం నాయకులు, సభ్యులు తదితరులు ఉన్నారు.

# “నానీ కిరణాలు“ పుస్తకావిష్కరణ

సంస్థాన్ నారాయణపురం (మేజర్‌న్యూస్): మండల పరిధిలోని మహ్మదాబాద్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కంచనపల్లి రవికాంత్ రచించిన “ నానీ కిరణాలు“ సంపుటికను డా.ఎస్ గోపి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్తమార కవులు నానీల రచనల ద్వారా వచన కవితా రంగంలోకి అడుగుపెట్టడం ఆనందాన్ని కలిగిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచర్య సూర్యధనంజయ్, అడిషనల్ కలెక్టర్ జి.శ్యాం ప్రసాద్ లాల్, డా.ఎస్.రాఘు, తండ హరీష్ గౌడ్, తగుళ్ళ గోపాల్, తదితరులు పాల్గోన్నారు.

# మహా మంచిమాట

కులం అడ్డుగోడలు – మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్ధాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ”కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల ’సమాజవాదం’ బలపడుతుంది. హిందూ–ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు” అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ”ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని” కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలువుతున్నారు. మత విశ్వాసం, కులహౌదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, ’స్థాయి’ (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న ’అహం’తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలువుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్ధాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన ’పాపానికి’ ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు. ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల పుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖపు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి.

# టిఆర్ఎస్ నాయకుల అసత్య ఆరోపణలు ఖండించిన కాంగ్రెస్ నాయకులు



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో అడవిదేవులపల్లి మం డల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కలకొండ హరీ ష్ మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి పై నోటికొచ్చి నట్లు మాట్లాడిన గాదరి కిషోర్ వ్యాఖ్యలను ఖండిస్తూ నల్లగొండ మంత్రిగా క్యాంప్ ఆఫీసులో మాట్లాడిన డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ పై మిర్యాలగూడ టిఆర్ఎస్ నాయకులు కావాలని ఒక బడుగు బలహీన వర్గాల నాయకుడైన శంకర్ నాయక్ పై చేసినటువంటి వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. గత పది సంవత్స రాల కాలంలో అధికార టీఆర్ఎస్ పార్టీని అడ్డం పెట్టుకొని ఎక్కడికక్కడ కనపడ దల్లా ఫారెస్ట్ భూములను,ప్రభుత్వ భూములను కబ్జా చేసినటువంటి టిఆర్ఎస్ నాయకులు వారి కబ్జా భూములు ఎక్కడ పోతాయని భయపడి నీతి నిజాయితీగా ఉన్న ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రజా పాలన కోసం పని చేస్తున్న డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ ఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని హెచ్చరించారు. టిఆర్ఎస్ నాయకు లు అక్రమాలకు అవినీతికి పాల్పడుతున్నారని చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలు చెప్పుతో కొట్టిన మాదిరిగా ఓటుతో బుద్ధి చెప్పి ఇంట్లో కూర్చోబెట్టిన కూడా ఇంకా సిగ్గు రాలేదా అని చెప్పి ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాం. ఇదే విధంగా టిఆర్ఎస్ నాయకులు ఓడిపోయిన బాధలో అకస్తో కాంగ్రెస్ నాయకుల జోలికొస్తే రేపు జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా ప్రజలు మీకు సరైన రీతిలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పి సందర్భంగా తెలియజేస్తున్నాం. మా జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పార్టీలకతీతంగా ఎవ్వరూ ప్రభుత్వ భూమిని కబ్జా చేసినా ఎవరు ఫారెస్ట్ భూమిని కబ్జా చేసిన ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని బహిరంగంగా చెప్తుంటే అక్రమాలకు అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ నాయకులు మాత్రం వారి కబ్జా భూములు ఎక్కడ పోతాయి అని భయపడి జీర్ణించుకోలేక చిల్లర మాటలు మాట్లాడుతూ ఉన్న టిఆర్ఎస్ నాయకులు అందరికీ ఒకటే హెచ్చరిస్తా ఉన్నాం త్వరలోనే మీ అవినీతి చిట్టా బయటకు పెట్టి కబ్జా భూములను ప్రభుత్వం తీసుకునే విధంగా న్యాయపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



**దామరచర్ల :** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్ పై మిర్యాల గూడ టిఆర్ ఎస్ నాయకులు చేసిన అసత్య ఆరోపణలు కండిం చిన దామరచర్ల మండల కాంగ్రెస్ దామరచర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేక రుల సమావేశంలో దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షు లు కేతావత్ దినేష్ మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి పై నోటికొచ్చినట్లు మాట్లాడిన గాదరి కిషోర్ వ్యాఖ్యలను ఖండిస్తూ నల్లగొండ మంత్రిగారి క్యాంప్ ఆఫీసులో మాట్లాడిన డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ పై మిర్యాలగూడ టిఆర్ఎస్ నాయకులు కావాలని ఒక బడుగు బలహీన వర్గాల నాయకుడైన శంకర్ నాయక్‌పై చేసినటు వంటి వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. గత పది సంవత్సరాల కాలంలో అధికార టీఆర్ఎస్ పార్టీని అడ్డం పెట్టుకొని ఎక్కడికక్కడ కనపడదల్లా ఫారెస్ట్ భూములను, ప్రభుత్వ భూములను కబ్జా చేసినటువంటి టిఆర్ఎస్ నాయకులు వారి కబ్జా భూములు ఎక్కడ పోతాయని భయపడి నీతి నిజాయితీగా ఉన్న ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రజా పాలన కోసం పనిచేస్తున్న డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, మిర్యా లగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని హెచ్చరిం చారు. టిఆర్ఎస్ నాయకులు అక్రమాలకు అవినీతికి పాల్పడుతున్నారని చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలు చెప్పుతో కొట్టిన మాదిరిగా ఓటుతో బుద్ధి చెప్పి ఇంట్లో కూర్చోబెట్టిన కూడా ఇంకా సిగ్గు రాలేదా అని చెప్పి ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాం. ఇదే విధంగా టిఆర్ఎస్ నాయకులు ఓడిపోయిన బాధలో అకస్తో కాంగ్రెస్ నాయ కుల జోలికొస్తే రేపు జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా ప్రజలు మీకు సరైన రీతిలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పి సందర్భంగా తెలియజేస్తున్నాం. మా జిల్లా మంత్రి గ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పార్టీలకతీ తంగా ఎవ్వరూ ప్రభుత్వ భూమిని కబ్జా చేసినా ఎవరు ఫారెస్ట్ భూమిని కబ్జా చేసిన ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని బహిరంగంగా చెప్తుంటే అక్రమాలకు అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ నాయకులు మాత్రం వారి కబ్జా భూములు ఎక్కడ పోతాయి అని భయపడి జీర్ణించుకోలేక చిల్లర మాటలు మాట్లాడుతూ ఉన్న టిఆర్ఎస్ నాయకులు అందరికీ ఒకటే హెచ్చరిస్తా ఉన్నాం త్వరలోనే మీ అవినీతి చిట్టా బయటకు పెట్టి కబ్జా భూములను ప్రభుత్వం తీసుకునే విధంగా న్యాయపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ట్రేడర్స్ ప్రారంభించిన మాధవరెడ్డి





వలిగొండ, మేజర్‌న్యూస్ : మం డల కేంద్రంలో ఆదివారం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ట్రేడర్స్ ప్రారంభోత్సవ కార్యక్ర మానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కల మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి షాప్ ప్రారంభించారు. అనంతరం మాధవరెడ్డి ట్రేడర్స్ యజమానిలు మాట్లాడుతూ మం డల ప్రజలకు హోల్సేల్ ధరలకే స్టీల్ సిమెంట్ గృహ నిర్మాణానికి కావాల్సిన అన్ని రకాల వస్తువులు అందిస్తామని వారు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ట్రేడర్స్ ను ఆశీర్వ దించాలని మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త నరసింహ చారి, ట్రేడర్స్ యజమానులు దాసి రవికిరణ్, దయ్యాల శ్రీశైలం, బద్దం సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు కంచి రాములు, బుగ్గ బీరప్ప కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లంకి నుండి గుండ్రాంపల్లి వెళ్లే రహదారి సమస్య గురించి పార్టీ నాయకులతో వంటావార్పు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి నుండి గుండ్రపల్లి వెళ్ళె రోడ్డు పూర్తిగా అధ్వానంగా తయారైంది దింతో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని కోరుతూ గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్ మాట్లాడుతూ 2003లో తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు, అధికారంలో ఉన్నప్పుడు ఈ రోడ్డు వేశారని, ఇప్పటికీ 21 సంవత్సరాలు అయిందని, ఈ రోడ్డు గురించి గత సంవత్సరం తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారని, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారని, మిగతా పార్టీలు పలు రకాలుగా ఈ రోడ్డు నిర్మాణం కోసం నిరసన కార్యక్రమాలు చేపట్టారని, ఆయన అన్నారు. నాయకులు చాలాసార్లు అధికారుల దృష్టికి ఈ సమస్య పరిష్కారం కాలేదని, ఈ నియోజకవర్గంలో ఇప్పటికి ఐదుగురు ఎమ్మెల్యేలు మారినారు కానీ ఈ రోడ్డుమీద ఎలాంటి దృష్టి సారించలేకపోయారని, ఈ రోడ్డు మీద నడిచే ప్రయాణికులు ఏ టైం లో ఏం జరుగుతుందో అని కూడా తెలియని పరిస్థితిలో ప్రయాణిస్తున్నారని, మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే వేముల వీరేశం స్పందించి రోడ్డుకు టెండర్లు వేసి త్వరగా రహదారి పడే విధంగా చర్యలు చేపడతారని, నకరకంటి గణేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మీర్జా ఫజల్ బేగ్, డిఎస్పి నాయకులు నకిరేకంటి నరేందర్, టిడిపి నాయకులు పోచబోయిన మల్లేష్, కుర్మ మహేందర్, జనసేన పార్టీ నాయకులు, తుడి సంజయ్, మాజీ సిపిఎం నాయకులు మాజీ ఎంపిటిసి బర్ల బాబురావు, ఆది జాంబవ యువజన సంఘం మాజీ అధ్యక్షులు ఎర్రోళ్ల నరసింహ, ముసునూరు ప్రదీప్, అవనగంటి మల్లేష్, మల్లేష్ తీన్మార్ మల్లన్న టీం కాకి శ్రీకాంత్, గుర్రం మహేష్, బర్ల మహేష్, కూరేళ్ల శ్రవణ్ కుమార్, కూరెళ్ళ నవీన్, నకిరేకంటి నాగరాజు, నకిరేకంటి నితిన్, కాకి సురేష్ కాట్రేగు రాజు నకిరేకంటి మధు, కాట్రేగు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీస భవానికి రోటరీ క్లబ్ తరఫున కుట్టు మిషన్ అందజేత



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పెద్ద కందుకూరుకు చెందిన సీస భవాని యొక్క భర్త సీస మహేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ముగ్గురు పిల్లలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నటువంటి సీస భవానికి రోటరీ క్లబ్ తరఫున ఒక కుట్టు మిషన్ అందించమని పుప్పాల గణేష్ రోటరీ క్లబ్ యాదగిరిగుట్ట అధ్యక్షులు డికొండ వెంకటేష్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి వారికి ఒక కుట్టు మిషన్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కైరంకొండ సుదీర్ కోశాధికారి బెలిదే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మండల మహాసభను జయప్రదం చేయండి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : నవంబర్ 5న భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం మండల 8వ మహాసభలో పార్టీ సభ్యులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చినారు. ఆదివారం మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో సిపిఎం మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అధ్యక్షతన జరుగగా ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని, మార్కెట్ సౌకర్యం కల్పించాలని, పండిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని, ఈ ప్రాంతంలో ధాన్యం కొనుగోలు ఏ గ్రేడ్ కిందనే కొనుగోలు చేయాలని, తూకంలో జరుగుతున్న రైస్ మిల్లులో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించాలని రైతాంగానికి అండగా ఉండి సమరశీల పోరాటాలు నిర్వహించింది సిపిఎం పార్టీని తెలియజేశారు. మూసి జలవిష కాలుష్యాన్ని అరికట్టి ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలని ప్రజలను కదిలించి పాదయాత్రలు నిర్వహించింది సిపిఎం మని అన్నారు. పిల్లాయిపల్లి కాలువను పూర్తిస్థాయిలో పూర్తిచేసి చౌటుప్పల్ ప్రాంతం వరకు సాగునీరు అందించాలని పోరాడిందని, ఇంకా వృత్తిదారుల పక్షాన, వ్యవసాయ కూలీలు, ఉపాధి కార్మికుల పక్షాన, సంఘటిత సంఘటిత కార్మికుల పక్షాన, విద్యార్థి యువకుల సమస్యల పైన, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై విద్యా, వైద్యం, ఉపాధి కోసం కూడా పోరాటాలు నిర్వహించామని ఈ మహాసభల సందర్భంగా నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకుని మండల సమగ్ర అభివృద్ధి కోసం తీసుకో పోరాటాల గురించి ఈ మహాసభలో చర్చించబోతున్నామని తెలియజేశారు. ఈ మహాసభలను పోచంపల్లి ప్రాంతంలోని వివిధ గ్రామాల్లో ఉన్న సిపిఎం పార్టీ సభ్యులందరూ పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, మండల కమిటీ సభ్యులు నెలకంటి జంగయ్య, కలుకూరి బిక్షపతి, బొడ్డు కిషన్, పత్తి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# ఆలయంలో విశేష పూజలు

## యాదాద్రిలో పోటెత్తిన భక్తజనం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో అదివారం భక్తజనుల ఆరాధనలు శాస్రోక్తంగా కొనసాగాయి. ఆదివారం సెలవురోజు కావడంతోయాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్ల లో బారులు తీరిన భక్తులు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు, కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ధర్మ దర్శనం 2గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనం,గంట సమయం పడుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని రైతులు వారు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి సరైన మద్దతు ధర పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చనమల్ల యాదవ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రచ్చ శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని మునిపంపుల గ్రామంలో ఇటివల గ్రామానికి చెందిన రచ్చ శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబం అయిన నేపథ్యంలో అతని కటుంబానికి పెద్దమనసుతో మునిపంపుల న్యాయవాదుల తరుపున మేకల దుర్గయ్య, యాదాసు యాదయ్య, చేతుల మీదులగా వారికి 21వేల రూపాయలు ఆర్థిక సహకారం అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఈపూరి విశ్వప్రసాద్, మిర్యాల రవీందర్, ఈపూరి లక్ష్మి నర్సింహా స్వామి, పెండోట శ్రీనివాస్, పెద్ది కవిత, మాదవి, దామెర నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్‌కు సన్మానం



చండూర్, మేజర్‌న్యూస్ : మున్సిపల్ పట్టణంలో బిజెపి సభ్యత్వ నమోదుకు ఇచ్చిన పిలుపు మేరకు నూటికి నూరు శాతం పూర్తి చేసినందుకుగాను ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి ఆయనను పార్టీ కార్యాలయంలో చండూరు బిజెపి పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్‌ను ఘనంగా సన్మానం చేశారు. అనంతరం క్రియాశీలక, సాధారణ సభ్యత్వ నమోదును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి బిజెపి జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒబిసి అధికార ప్రతినిధి కోమటి వీరేశం, చండూరు మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి, తడకమల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి పర్సనబోయిన శ్రీను, ఎస్సీ మూర్చ మున్సిపల్ అధ్యక్షుడు ఇరిగి కుమార్, రామ్‌శెట్టి కిరణ్, చిట్టి పూలు వెంకటేశం, బోయపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబానికి 10 లక్షలు చెల్లించాలి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మండలంలోని గురుజాల-మానాయికుంట మధ్యన ఉన్న మూసినది బ్రిడ్జిపై మూసీనది పరివాహక రైతుల ఆత్మీయ సమ్మేళనం సభ కొరకు వేసిన వేదిక ఢీకొని శనివారం రాత్రి మృతి చెందిన తూర్పాటి చరణ్ (18) కుటుంబ సభ్యులకు నష్ట పరిహారం 10 లక్షలు అందించాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు జమ్ము రమేష్ అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రైతు ఆత్మీయ సమ్మేళనం పేరుతో మూసి బ్రిడ్జిపై మూసీ నది పరివాహక రైతుల ఆత్మీయ సమ్మేళనం పేరుతో అధికారం ఉంది అని చెప్పి బ్రిడ్జిపై సభ వేదిక వేయడం వల్ల వారి నిర్లక్ష్యానికి చరణ్ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై మరణించడన్నాడు. పొట్ట కూటి కోసం సూర్యాపేట జిల్లా కుడకుడ గ్రామ సమీపంలోని జంగాల గూడానికి చెందిన వారి కుటుంబాలు పొట్టకూటి కోసం మానాయికుంట బ్రిడ్జి వెంట గుడిసెలు వేసుకుని పత్తి కూలి కోసం వచ్చిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ నాయకుల నిర్లక్ష్యం వల్ల ఒక పేద కుటుంబానికి చెందిన చరణ్ అనే వ్యక్తి మృతి చెందడం బాధాకరమన్నారు. ఇటువంటి వేదికలు రోడ్లపై వేయటం మానుకోవాలన్నారు.

# మూసి ప్రక్షాళనతో రైతాంగానికి మేలు

- ఎవ్వరు అడ్డుపడిన మూసీ ప్రక్షాళన ఆగదు
- మూసీ ప్రక్షాళన ఒక చరిత్ర
- పదేళ్ళుగా బీఆర్ఎస్ చేయని పని పది నెలల్లో కాంగ్రెస్ చేస్తుంది
- బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటే
- మూసీ ప్రక్షాళనపై కేటీఆర్, హరీష్‌రావులకు మాట్లాడే నైతిక హక్కు లేదు
- ఎంపీ చామల కిరణ్‌కూమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు



అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ : మూసీ ప్రక్షాళనతో రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కూమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం మండలంలోని మానాయికుంట మూసీ నది బ్రీడ్జిపై నిర్వహించిన మూసీ నది ప్రక్షాళన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి వారు ముఖ్యతిధిగా హాజరై మాట్లాడారు. మూసీ నది ప్రక్షాళనను వ్యతిరేకిస్తున్న రాజకీయ పార్టీలను రాష్ట్రం నుండి ప్రజలు తరిమి తరిమి కొట్టాలని అన్నారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేయని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లో చేసి చూపిస్తుందన్నారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 25 వేల కోట్లు నిధులు కేటాయించి ఏ ప్రక్షాళన చేసిందో చూపించాలని అన్నారు. మూసీ ప్రక్షాళనపై కేటీఆర్, హరీష్‌రావులకు మాట్లాడే నైతిక హక్కులేదని వారు ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లాలో మొదలైన మూసీ హైదరాబాద్ నడి ఒడ్డు నుండి నల్గొండ జిల్లాలోని వాడపల్లి వరకు 270 కిలో మీటర్ల పొడవున ప్రవహిస్తుందని అన్నారు. మూసీలో ఫ్యాక్టరీల వ్యర్ధాలు కలవడంతో మూసీ మొత్తం పూర్తిగా కలుషితమైందని దీంతో మూసీ పరివాహక ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూన్నరని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తించారని అన్నారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి మూసీకి కాంగ్రెస్ ప్రభుత్వం పునర్జీవం పోస్తుందని దీంతో మూసీపై ఆధారపడి సాగు చేస్తున్న లక్షల ఎకరాల పంట పొలాలకు స్వచ్ఛమైన సాగు నీరు, త్రాగు నీరు అందుతుందని దీంతో పంటలు సమృద్ధిగా పండుతాయని అన్నారు. మూసీ నది పూర్తిగా కలుషితమై బాక్టీరియాతో నిండిపోయిందని (డబ్లూహెచ్‌వో) సర్వే చేసి రిపోర్టు ఇచ్చిందని ఇప్పుడు మూసీ ప్రక్షాళన చేపట్టకపోతే రాబోయే రోజుల్లో మూసీ పరివాహక ప్రాంతాల్లో జీవించడమై కష్టమవుతుందని అన్నారు. మూసీ ప్రక్షాళన చేస్తే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సీఎం రేవంత్‌రెడ్డికి పేరు వస్తుందని బీఆర్ఎస్ బీజేపీలు అడ్డుపడుతూన్నాయని మండి పడ్డారు. మూసీ ప్రక్షాళన ఒక చరిత్ర అని అది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని చేస్తుందని మూసీ ప్రక్షాళన కోసం ప్రజలు, రైతులు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జ్ఞానసుందర్, శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు లింగయ్య యాదవ్, సింగిల్‌విండో చైర్మన్ నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుల నూక కిరణ్‌యాదవ్, సుంకరి జనార్ధన్, ఇటికాల చిరంజీవి, యుగేంధర్, లక్ష్మీనర్సింహరెడ్డి, వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన రవీంద్ర

వలిగొండ, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రంలోని మధిర గ్రామమైన మల్లేపల్లికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు పల్లెర్ల యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకులు ఐటిపాముల రవీంద్ర ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ వార్డ్ మెంబర్ పల్లెర్ల సుధాకర్, పల్లెర్ల రామచంద్రం, పనుమటి కిషన్, పల్లెర్ల మురళి, పల్లెర్ల సహదేవ్, పల్లెర్ల మత్స్యగిరి, పల్లెర్ల కిరణ్, పల్లెర్ల నవీన్ పాల్గొన్నారు.

